నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సంగారెడ్డి

శనివారం 25 నవంబర్ 2023 | SATURDAY, NOVEMBER 25, 2023 | SANGAREDDY | పేజీలు PAGES : 12




శుక్రవారం జనసంద్రమైన నారాయణఖేడ్

## కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడతాం

- నియోజకవర్గానికి ఎమ్మెల్యే జగ్గారెడ్డి చేసిందేమీ లేదు
- ఒడినా ప్రజల్లోనే ఉన్నా..గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేడు..
- మీబిడ్డగా ఆదరించి గెలిపించండి..సేవ చేస్తా..
- సంగారెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్
- డప్పు చప్పుళ్లు, మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- సదాశివపేట మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

3



నారాయణఖేడ్ రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు



పొట్టిపల్లిలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్

## అభివృద్ధి కొనసాగాలంటే.. బీఆర్‌ఎస్ గెలవాలి

- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- తండాలకు రూ.110 కోట్లతో బీటీ రోడ్లేశాం..
- కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు
- కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ విద్య, వైద్యం నిర్లక్ష్యం
- మున్సిపల్ పన్నులు తగ్గించడంపై ప్రత్యేక దృష్టి
- అసైన్డ్ భూములకు పట్టా హక్కులు కల్పిస్తాం
- నారాయణఖేడ్ రోడ్‌షోలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- గులాబీమయమైన నారాయణఖేడ్

12

**కర్ణాటకలో ప్రజలు కాంగ్రెస్‌కు అధికారమిస్తే** అక్కడ ఖజానా ఖాళీ అయిందని, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి ఆగం కావద్దని, బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించిన రోడ్ షోలో ఎంపీ బీబీపాటిల్, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తన్నీరు హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఐదు గ్యారెంటీలు ఏమో కానీ రాహుల్, ప్రియాంక జాడ మాత్రం కనపడడం లేదన్నారు. మూడు గంటల విద్యుత్‌తో మూడు ఎకరాలు పారుతుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, అవి అలాగే కొనసాగాలంటే నారాయణఖేడ్‌లో భూపాల్‌రెడ్డి గెలవాల్సిన అవసరం ఉందన్నారు. కేసీఆర్ పాలనలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందించామని చెప్పారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి బీటీ రోడ్లు వేశామన్నారు. మున్సిపల్ పన్నులను తగ్గిస్తామని, అసైన్డ్ భూములకు పట్టా హక్కులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

- నారాయణఖేడ్, నవంబర్ 24

## లోకల్ వాళ్లకే జహీరాబాద్‌పై ప్రేమ..

- స్థానికేతరులు అందుబాటులో ఉండరు..వారికి అభివృద్ధి పట్టదు..
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- మళ్లీ గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందాం
- జహీరాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు
- జహీరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో ముమ్మర ప్రచారం

2



జహీరాబాద్ పట్టణంలోని బసవనగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ఓట్లు వేయాలని కోరుతున్న అభ్యర్థి మాణిక్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు

## పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించాలి

సంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి శరత్




సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి శరత్

- ఎన్నికల్లో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం
- ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్‌కుమార్, నజీమ్ జై ఖాన్
- కలెక్టరేట్‌లో ఐదు నియోజకవర్గాల సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ

12

## అభివృద్ధికి పట్టం కట్టండి

- ఆడబిడ్డగా ఆదరించండి.. అభివృద్ధి చేసుకుందాం
- మాయమాటల ప్రతిపక్షాలను నమ్మొద్దు
- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ఆదర్శం
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- బీఆర్‌ఎస్ నర్సాపూర్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి
- హత్నూర మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ప్రచారం
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు

10



హత్నూర మండలం ఎల్లమ్మగూడలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి